
# ఆంతర్యం

డాక్టర్ ఆర్వాయన్



మిట్ట మధ్యాహ్నం పన్నెండు గంటలు దాటింది. వైశాఖ మాసపు ఎండ నిప్పులు చెరగుతోంది. పెద్ద పెద్ద చెట్ల మధ్య వున్న రెండంతస్తుల భవంతి నిశ్శబ్దంగా వుంది. భవంతి ఔట్ హౌస్ ముందున్న గున్నమామిడి చెట్టు కింద మంచం వాల్చుకుని పడుకున్న రేవతి మనసుతో సుడిగుండాలు తిరుగు తున్నాయి. తుఫాను చెలరేగుతోంది.

రేవతి పాతికేళ్ళ వితంతువు. అందానికి మారుపేరు. ఆరు నెల్ల క్రితం తన నాలుగేళ్ళ కొడుకుతో లాయర్ గోపాలరావు గారింటికి హౌస్ కీపర్‌గా వచ్చింది. దగ్గరి వారెవరూ లేకపోవడంతో, భర్త పోగానే ఒడ్డున పడ్డ చేపలా కొట్టుకుంది.

ప్రతి వారూ ఆమెలోని అందాన్నీ వయసునీ చూసేవారే గానీ, నిర్భాగ్యురాలయిన ఓ యువతిగా గానీ, దిక్కులేని ఓ తల్లిగా గానీ ఎవరూ చూళ్ళేదు.

అలాంటి సమయంలో గోపాలరావు గారి భార్యకి అనారోగ్యం అనీ, ఆమెకి సేవలు చెయ్యడానికీ, ఇల్లు చూసుకోవడానికీ బాదరబందీ లేని ఓ మనిషి కావాలని ప్రకటించిన ఓ పేపర్‌లోని మేటర్ ఆమెకంట పడింది.

అంతే! ఆమెకి పెద్ద నిధి దొరికినట్టయింది. వెంటనే గోపాలరావు గారింటికి వెళ్ళి తన పరిస్థితి చెప్పుకుని, తనకి, తన బిడ్డకి ఇంత ఆశ్రయం ఇమ్మని వేడుకుంది. వాళ్ళు పెద్ద మనసుతో అంగీకరించారు.

నలభై అయిదేళ్ళ గోపాలరావు జన్మతః స్థితి పరుడు. అతని భార్య పార్వతి హఠాత్తుగా ఏదో నరాల జబ్బుతో మంచం ఎక్కింది. దగ్గర వారెవరూ లేనందున మనిషి కావాలని పేపర్ ప్రకటన ఇవ్వడం,

## మీ జి.కె. ఎంత?

1. 'విత్ అవుట్ ఫియర్ ఆర్ ఫేవర్' అనే గ్రంథ రచయిత ఎవరు?
2. మహాత్మాగాంధీగారి ఆత్మకథను గుజరాతీ నుంచి ఆంగ్లంలోకి అనువదించినది ఎవరు?
3. ప్రపంచ కొకైన్ (మత్తుమందు) రాజధాని అని ఏ నగరాన్ని పిలుస్తారు?
4. భారతదేశపు మొట్టమొదటి ఎలక్షన్ కమీషనర్ ఎవరు?
5. ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులను కలిగిన సంస్థ ఏది?
6. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ ఎంత మంది భారతీయులకు లభించింది?
7. 1989వ సంవత్సరం కాళిదాస్ సమ్మాన్ అవార్డు (సంగీతంలో) ఎవరికి లభించింది?
8. 1989 సంవత్సరం డిశంబర్ 31న ప్రపంచంలోని అన్ని గడియారాలు ఒక 'సెకెను' వెనకకు సవరించారు. ఈ విధంగా యిప్పటి వరకు ఎన్నిసార్లు సవరించారు?
9. ప్రస్తుత ఒ. ఎన్. జి. సి. చైర్మన్ ఎవరు?
10. 'ఇక్రిశాట్'ని పూర్తిగా వ్రాయండి.

- జైకిరణ్

(జవాబులు ఈ సంచికలోనే)

రేవతి వచ్చి చేరడం జరిగి పోయింది.

గోపాలరావు గారికి పిల్లలంటే చాలా ఇష్టం. అయితే అతనికి సంతానం కలగలేదు. దానికి తోడు పార్వతి సంసార జీవితానికి పనికిరాదంటూ డాక్టర్లు ముద్ర వేశారు.

ఇది విన్న పార్వతి కృంగిపోయింది. భర్త ఓదార్పుతుంటే–

"నా వల్ల మీకు సుఖం వుండదు. మీరు ఇంకో అమ్మాయిని పెళ్ళి చేసుకోండి" అంటూ గొడవ చేసింది. అందుకు గోపాలరావు సీరియస్‌గా అయిపోయాడు.

"నాకే ఇలాంటి పరిస్థితి వస్తే నువ్వు మళ్ళీ పెళ్ళి చేసుకుంటావా?" అంటూ ఆమెని మరి మాట్లాడనీకుండా చేశాడు.

ఇదంతా విన్న రేవతి వాళ్ళ అన్యోన్యానికి ఆశ్చర్యపోయింది. అలాంటి దంపతుల ఆశ్రయం దొరికినందుకు పొంగి పోయింది.

అయితే ఆమె ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు. కారణం గోపాలరావు మాటల్లో చూపుల్లో ఏదో మార్పు.

"ఈ పుణ్యాత్ముడిలో కూడా స్వార్థం ప్రవేశించిందా!" అన్న అనుమానం, "ఇంతై వటుడింతై" అన్నట్టు నానాటికీ పెరిగి పోతోంది.

ఓ రోజు రాత్రి బాబుకి కడుపు నెప్పని ఏడుస్తుంటే ఏదైనా మాత్ర ఇస్తారేమో అని గోపాలరావు గది దగ్గరి కొచ్చింది రేవతి.

తలుపు తట్టబోయి, లోపల్నుంచి సన్నగా మాటలు వినిపిస్తుంటే తక్కున ఆగిపోయింది.

"పార్వతీ.... రేవతికి ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు... ఒక వేళ చెప్పినా ఆమె ఒప్పుకుంటుందన్న నమ్మకం నాకు లేదు..." మెల్లగా అన్నాడు గోపాలరావు.

"అడిగి చూద్దాం. తనకీ అయిన వాళ్ళెవరూ లేరుగా...." అంది పార్వతి.

"నువ్వు అడుగుతావా?"

"వీలు చూసుకుని అడుగుతాను. మీరూ అడగండి..."

"ఇది.... పాపం అంటావా..." గోపాలరావు గొంతు ఒణికింది.

"ఏం కాదు. పరవాలేదు ఆమె కాదనదను కుంటాను. తనూ అందంగా వుంది. వయసులో వుంది. ఈ పరిస్థితిలో ఆమె వంటరిగా ఎలా బతగ్గలదు!.... కొడుకుని పైకి తీసుకు రావాలిగా" ఏదో ఆలోచిస్తూ అంది పార్వతి.

తర్వాత మరికాస్సేపు రేవతిని గురించే మెల్లగా మాట్లాడుకున్నారు దంపతులు.

ప్రతిమలా అయిపోయింది రేవతి. వాళ్ళ మాటలవల్ల ఆమెకి మరిన్ని అనుమానాలు చుట్టుముట్టాయి. మందు అడక్కుండానే తన ఇంట్లోకెళ్ళి, కొడుక్కి ఇంత పంచదార నీళ్ళిచ్చి పడుకోబెట్టింది.

ఆ రాత్రి ఆమెకి కనురెప్ప మూత పడలేదు. మర్నాడు ఒంట్లో బాగా లేదంటూ చెట్టుకింద పడుకుంది.

"అమ్మా" అంటూ వచ్చాడు బాబు. మామిడి చెట్టుకింద పరధ్యానంగా పడుకున్న రేవతి మెల్లగా లేచింది.

పది రోజులు భారంగా గడిచి పోయాయి.

ఎవరికి వారే ఆమెతో ఏదో చెప్పాలని ఆరాట పడుతున్నారు. కానీ ఎందుకో వెనకాడుతున్నారు.

ఆ రోజు రేవతి వంట చేస్తుండగా పిల్లిలా వచ్చాడు గోపాలరావు.

"ఏమిటి బాబుగారూ... ఏం కావాలి?" తన మనసులోని కంగారు కనిపించనీకుండా అందామె.

క్షణం తటపటాయించిన గోపాలరావు–

"పార్వతి నీకేమైనా చెప్పిందా రేవతీ!" అన్నాడు మెల్లగా.

"చెప్పలేదే... దేన్ని గురించి?" అమాయకంగా అంది రేవతి.

"రేవతీ!... నువ్వు అపార్థం చేసుకోనంటే ఒక్క మాట" గొణిగినట్టు అన్నాడతను.

రేవతికి కాలికింది భూమి కదిలినట్టయింది.

"ఏమిటి బాబుగారూ?" అంది మెల్లగా.

"చిన్న తనంలోనే ఆ దేవుడు నీకు తీరని అన్యాయం చేశాడు...." విషయాన్ని కొనసాగిస్తున్నట్టు అని క్షణం ఆగాడతను.

"చెప్పండి".

"నీ కభ్యంతరం లేకపోతే.... అతని మాట పూర్తి కాకుండానే–

"అమ్మా" అంటూ వచ్చాడు బాబు.

గోపాలరావు మాటతో గుండె క్షణం ఆగినట్టయి, కొడుకు రావడంతో కాస్త తేరుకుంది రేవతి.

గోపాలరావు మొహంలో అంతులేని నిరాశ కనిపించింది.

"ఏమిటి బాబుగారూ... ఏదో చెప్ప బోయారు?" కొడుకుని పొదివి పట్టుకుంటూ అంది.

"ఏం లేదులే" అంటూ ఎవరో తరుముతున్నట్టు అవతలికెళ్ళి పోయాడు గోపాలరావు.

అప్పటికి తేలిగ్గా వూపిరి తీసుకుంది రేవతి. అతనడగబోయేది వూహించిందామె. ఆమె మనసులో సుడిగుండాలు సుళ్ళు తిరుగుతున్నాయి.

అదేం గమనించని పార్వతి ఆ రాత్రి రేవతి భోంచేస్తుంటే వచ్చి ఎదురుగా కూర్చుంది.

ఏదో అడగడానికే వచ్చిందని గ్రహించిన రేవతి గుండె దడదడలాడింది.

"ఏం కావాలమ్మా?" అంది బలవంతంగా నవ్వుతూ.

"చెప్పాను. నువ్వు భోజనం అదీ సరిగ్గా చేస్తున్నావా?.... నేను కనుక్కోవడమే లేదు. నా రోగానికి స్వంత చెల్లెల్లా దగ్గరుండి చూసుకున్నావ్. కాబట్టే ఈ మాత్రం నడవగలుగుతున్నాను" అభిమానంగా చూస్తూ అంది పార్వతి.

"అలా అనకండమ్మా! మీలాంటి ఇల్లు, మీలాంటి అంత నాకెక్కడ దొరుకుతుంది! మీదీ, బాబుగారిదీ కూడా పెద్ద మనసు కాబట్టి... మమ్మల్ని స్వంత మనుషుల్లా చూసుకుంటున్నారు...." అంది రేవతి.

"స్వంత మనుష్యులకిందే లెఖ్ఖ" నవ్వింది పార్వతి.

రేవతి తృప్తిపడింది.

"రేవతీ.... బాబుగారు విషయం నీకు చెప్పారుగా!" మెల్లగా అంది పార్వతి.

"దేన్ని గురించి?" అమాయకంగా అంది రేవతి.

క్షణం తటపటాయించింది పార్వతి.

"చెప్పండమ్మా! పొద్దున ఏదో చెప్పాలని వచ్చి చెప్పకుండానే వెళ్ళిపోయారు. మీకు తెలిస్తే మీరు చెప్పండి."

"నన్ను.... నన్ను రాక్షసి అనుకోవుగా?" పార్వతి గొంతు ఒణికింది.

"ఛ! ఛ! మీరు రాక్షసేమిటి. చెప్పండి" బలవంతంగా నవ్వింది రేవతి.

పార్వతి గొంతు సవరించుకుని ఏదో చెప్ప బోతుంటే, గోపాలరావు పిల్చాడు హాల్లోంచి.

"ఏవిటి?" కదలకుండానే అంది పార్వతి.

"కల్పనా వాళ్ళొచ్చారు" అన్నాడు గోపాలరావు వంటింట్లో కొస్తూ.

గభాల్న లేచింది పార్వతి. కల్పన పార్వతి ఫ్రెండ్. పక్క వూళ్ళో వుంటారు. పార్వతి లేచి హాల్లో కెళ్ళి పోయింది.

అప్పటికి వూపిరి అందింది రేవతికి.

కానీ మర్నాటి నించీ హడలి పోతోంది ఏక్షణాన ఏం మాటలు వినాల్సొస్తుందో అన్నట్టు.

ఎదురు చూస్తున్న పిడుగు ఏక్షణానైనా పడచ్చు. ఆ పిడుగు పడితే తనేమై పోతుంది? ఏమౌతుంది? మళ్ళీ వీధిన పడుతుంది. ఈ గండం గడిచేదెలా? ఇదే ఆలోచన రాత్రింబవళ్ళు ఆమెని వేధించ సాగింది. రానురానూ గోపాలరావు ప్రవర్తన ఆమెని మరింత కంగారు పెడుతోంది.

ఆమెతో ఒంటరిగా మాట్లాడాలని తహతహలాడి పోతున్నట్టు స్పష్టంగా తెలిసి పోతోంది. అంతేగాక గోపాలరావు, పార్వతి ఏదో గుసగుస లాడుకోవడం, తను వచ్చేసరికి తక్కున ఆపెయ్యడం ఆమె గమనిస్తూనే వుంది.

ఆ ఇల్లొదిలి పోవడం తప్ప మరో మార్గం కనిపించ లేదామెకి. అయితే బాబుకి వాళ్ళ దగ్గర చాలా చనువు ఏర్పడింది. వాళ్ళు కూడా వాణ్ని అపురూపంగా చూస్తున్నారు. వాడి మంచి చెడ్డలు చూడ్డమే గాక వాణ్ని స్కూల్లో కూడా

## అంతర్యం

చేర్పాలనుకుంటున్నారు. వాళ్ళ ఔట్‌హౌస్ ఇచ్చినా బాబు ఎప్పుడూ పార్వతమ్మ దగ్గరే వుంటాడు కబుర్లు చెప్తూ.

"ఇలాంటి ఇల్లు మళ్ళీ తనకి దొరుకుతుందా దొరకదు.కానీ ఎలా?" ఇలా ఆలోచిస్తోందామె రాత్రింబవళ్ళు.

ఆ రోజు గోపాలరావు ఆకలిగా లేదని భోజనానికి రాలేదు. ఒకో సారి అందర్నీ తినెయ్య మనీ తనకోసం టేబిల్ మీద ప్లేటు అదీ పెట్టి ఆమెని వెళ్ళి పొమ్మనీ చెప్పడం ఆయనకలవాటే.

అలాగే భోజనాలయ్యాక టేబిల్ మీద అన్నీ అమర్చి, ఇల్లంతా సర్దుకుని బైటికొచ్చింది రేవతి.

అప్పుడు రాత్రి పది గంటలు దాటింది. పార్వతి గదిలో ఏదో పుస్తకం చదువుకుంటోంది. రేవతి ఆమెకి చెప్పడానికి గదికేసి నడిచింది.

"రేవతీ!... అన్నం పెడతావా? సయించినంత తిని వెళ్తాను" అన్నాడు గోపాలరావు. రేవతి గుండె దడదడలాడింది. అయినా ధైర్యం తెచ్చుకుని "రండి బాబుగారూ" అంటూ వంటింటికేసి నడిచింది.

కంచం ముందు కూర్చున్న గోపాలరావు అన్నంలో చెయ్యి పెట్టి కలుపుతున్నాడు తప్ప ముద్ద నోట పెట్టలేదు.

రెండు నిమిషాలు భయంకర నిశ్శబ్దం ఆవరించిందా ప్రాంతమంతా.

"రేవతీ" మెల్లగా అన్నాడు గోపాలరావు.

అతను మెల్లగా పిల్చినా ఆమెకి పిడుగు పాటే అయింది.

"రేవతీ! ఎన్నాళ్ళనించో నిన్నో మాట అడగాలనుకుంటున్నాను.... కానీ ... సందర్భం కుదరలేదు... ఇన్నాళ్ళకి నువ్వు ఒంటరిగా కనిపించావ్... అందుకే ఆకలి లేక పోయినా భోజనం ముందు కూర్చున్నాను" అతని గొంతు మార్దవంగా వుంది.

"చెప్పండి బాబుగారూ!...." అతి ప్రయాసగా అంది రేవతి.

క్షణం సంకోచించాడతను.

"మా ఆవిడ కోరిక నీకు తెలుసుగా...!" నేల చూపులు చూస్తూ అన్నాడు.

ఆమె మాట్లాడలేదు.

నీకూ ఎవరూ లేరు. నీ బాబుని చదివించి ప్రయోజకుణ్ని చెయ్యడం నీ వల్ల అవుతుందనుకోను. నువ్వు అంగీకరిస్తే....."

"బాబుగారూ!"

"అపార్థం చేసుకోకు రేవతీ!... నువ్వంటే నాకు....."

"క్షమించండి బాబుగారూ" పడబోతున్న పిడుగుని ఆపాలన్నట్టు అరిచింది రేవతి.

"నీ కిష్టం అయితేనే.... బలవంతం ఏం లేదు. నా మనసులోని మాట చెప్పాను. బాబుని నా కన్నబిడ్డలా చూసుకుంటాను... వాడి మంచి చెడ్డలన్నీ......


అతని మాట పూర్తి కాకుండానే ఆమె కింద కూలబడి వెక్కి వెక్కి ఏడవ సాగింది.

గోపాలరావు కంగారు పడిపోయాడు.

"రేవతీ! ఏవిటిది!... నీ అంగీకారం అయితేనే ఏం జరిగినా! లే! లేచి కళ్ళు తుడుచుకో" అన్నాడు ఆమె దగ్గరగా వెళ్తూ.

ఆమె లేచి కళ్ళు తుడుచుకుంది. అప్పుడే పార్వతి వచ్చిందక్కడికి. ఇద్దర్నీ మార్చి మార్చి చూసి-

## శతృఘన్‌తో సాయుధులు



ప్రధానమంత్రికో, రాష్ట్రపతికో, పెద్ద పెద్ద రాజకీయ నాయకులకో వారి నంటిపెట్టుకొని బాడీగార్డు లున్నారంటే అసహజం కాకపోవచ్చును కాని సినీనటులు కూడా బాడీగార్డుల్ని పెట్టుకుంటున్నా రంటేనే విచిత్రంగా వుంటుంది. శతృఘన్‌సిన్హా యింట్లో ముగ్గురు సాయుధుల్ని ఏర్పాటు చేసుకున్నాడట. ఒకడు టెరేస్ మీద, రెండవ వాడు లోపల, మూడవ వాడు బయట. వీళ్ళుగాక శతృఘన్ స్వయంగా పిస్తోలు పట్టుకు తిరుగుతుంటాడుట. అతని అనుచరుడు కూడా ఒక తుపాకి చేత బట్టుకొని వుంటాడు. ఇంతమందిని శతృఘన్ ఎందుకు పెట్టుకున్నాడో ఎవ్వరికీ అంతు చిక్కటంలేదు. ఎవరైనా ప్రాణహాని తలపెడతా నన్నారేమో!

"ఏమిటి?" అంది.

జవాబుగా మరింత బావురుమంది రేవతి.

"నా మనసులోని మాట చెప్పాను. కానీ... ఆమెకిష్టం వున్నట్లు లేదు." తడబడుతూ అన్నాడు గోపాలరావు

"మీరు భోంచెయ్యండి" గంభీరంగా అంది పార్వతి. కానీ అతను భోంచెయ్యలేదు. చెయ్యి కడుక్కుని తన గదిలోకెళ్ళిపోయాడు.

"నీకిష్టం లేకపోతే ఇష్టం లేదని చెప్పు. అంతేగాని ఏడవడం దేనికి?.... నువ్వెళ్ళు" అనేసి తనూ బైటికి నడిచింది పార్వతి.

రేవతి మొహం వెలవెలబోయింది.

ఇంక ఆ ఇంట తనకి స్థానం లేదనుకుంది. అయితే ఆమె వూహ తప్పని త్వరలోనే తేలిపోయింది.

గోపాలరావు మళ్ళీ ఆమె దగ్గరికి రాలేదు. ఆమెని పలకరించలేదు. కానీ బాబుని మాత్రం ప్రాణంగా చూస్తున్నాడు. వాణ్ణి స్కూల్లో చేర్పాడు. ఖరీదైన బట్టలు కుట్టించాడు.

వాళ్ళ మంచితనం రేవతిని ఆలోచింపజేసింది. ఆలోచించింది. రోజుల తరబడి నెలల తరబడీ ఆలోచించింది. చివరికి ఓ నిర్ణయానికొచ్చింది.

"ఆ బలహీనత తప్పితే గోపాలరావుగారు దేవుడు. భర్త మీది ప్రేమ ఆమెనలా మాట్లాడించింది గానీ. నిజంగా పార్వతమ్మగారు తనని తల్లిలా చూడ్డంలేదూ? వాళ్ళే ఆదుకోకపోతే తనేమై పోయేది. తన బిడ్డ ఏమైపోయేవాడు?

పార్వతమ్మగారు సంసార జీవితానికి పనికిరారు. కానీ ఆయన ఆరోగ్యంగా వున్నాడు. ఎవర్నో చేసుకుంటే ఆ వచ్చినామె పార్వతమ్మగారిని సరిగా చూడక పోవచ్చు. అందుకే ఆయన తనని చేసుకోవాలనుకుంటున్నాడు. తెగిన గాలిపటంలా అల్లాడుతున్న తనను దరికి చేర్చి తన జీవితానికో పరమార్థం చూపించిన ఆ దంపతుల పట్ల తనెలా కృతజ్ఞతలు చెప్పుకోవాలి! ఆయన కోరిక తీర్చడం ద్వారా కాస్త ఋణభారం తగ్గుతుందేమో".

అలా నిర్ణయించుకున్న తరువాత ఆమె మనసు కాస్త కుదుటపడింది.

మర్నాడు పొద్దున్నే పార్వతి దగ్గరకెళ్ళి తల దించుకుని మౌనంగా నిల్చుంది.

బాబు పార్వతమ్మ మెడ చుట్టూ చేతులు వేసి వూగుతూ ఏవో కబుర్లు చెప్తున్నాడు.

"బాబూ! నువ్వు వెళ్ళి ఆడుకో" అంది రేవతి. వాడు పార్వతమ్మకేసి చూశాడు.

"ఏమిటి!" వాణ్ణి తన పక్కన కూర్చో పెట్టుకుంటూ అంది పార్వతి.

"వాడు...."

"పరవాలేదు. చెప్పు... డబ్బేమయినా కావాలా?".. ఆమెనే పరిశీలనగా చూస్తూ అంది పార్వతి.

"ఊహూ" అంది రేవతి. ఆమెకెలా చెప్పాలో అర్థం కావడంలేదు.

"పరవాలేదు చెప్పు... ఎలాంటి విషయమైనా నేనేం అనుకోను" అనునయంగా అంది పార్వతి. రేవతి తన బిడ్డతో కలిసి వెళ్ళిపోతాననదు కదా అన్న

## అంతర్యం

అనుమానం ఆమెనో క్షణం కలవరపరిచింది.

"ఆనాడు బాబుగారు...."

"ఆ విషయాలు ఇప్పుడెందుకు?"

"ఆ రోజు మీ కోరికని కాదన్నాను..."

"అది నీ ఇష్టం...." క్లుప్తంగా అంది పార్వతి.

"కానీ.... ఇప్పుడు ఒప్పుకుంటున్నాను"

"పార్వతీ!"

"అవునమ్మా! ఇప్పుడు మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను".

"ఎందుకు.... బాబు భవిష్యత్తుని దృష్టిలో వుంచుకునా?"

"....."

"అలా అయితే నీ నిర్ణయాన్ని మార్చుకో నక్కర్లేదు. బాబుకు మేం చదువు సంధ్యలు చెప్పించాలనే అనుకుంటున్నాం...." అంది పార్వతి గంభీరంగా.

"లేదు. నా బాబుని కంటికి రెప్పలా చూస్తారని నాకు తెలుసు. కానీ మీ మంచితనం నా నిర్ణయాన్ని సడలించింది. అన్నీ మీరు కోరినట్టే జరుగుతాయి" అంది రేవతి స్థిరంగా.

పార్వతమ్మ మొహం వెలిగిపోయింది. పెద్దగా పిల్చింది భర్తని.

అతను కంగారుగా పరిగెత్తుకొచ్చాడు.

"మన రేవతి ఒప్పుకుందండీ" ఆనందంగా అంది పార్వతి.

"నిజమా?" అతని కళ్ళు కూడా తళుక్కుమన్నాయి. అవునన్నట్టు తలూపింది రేవతి.

"ఓహ్! చిరకాల వాంఛ ఈనాటితో తీరిపోతోంది. నిజంగా నువ్వెంత మంచిదానివి రేవతీ. నా వంశం నిర్వంశం అయిపోదు. రేపే ఫంక్షన్ అరేంజ్ చేసి వీడు నా బిడ్డగా అనౌన్స్ చేస్తాను. నువ్వు నా కూతురువని చెప్తాను...." తనని తాను మర్చిపోయి పసివాడిలా ఆనందపడి పోతున్నాడు గోపాలరావు.

అతని చివరి మాటకి ఉలిక్కిపడింది రేవతి. "బాబుగారూ" అంది అప్రయత్నంగా.

బాబుగారు కాదమ్మా! బాబాయ్ అను. ఇకనించీ నువ్వూ నా బిడ్డవే. ఒకే కొడుకైనా, నా అంటూ ఎవరూ లేకపోయినా నీ బిడ్డని నాకు ఇచ్చేస్తున్నావ్!నిజంగా ఇది చాలా పెద్ద త్యాగం." బాబుని ఎత్తుకుని గిరగిర తిప్పేస్తూ అన్నాడు.

రేవతి మొహం వెలవెల పోయింది. అదేం గమనించని పార్వతి లేచి ఆమె తల నిమురుతూ-

"అవును రేవతీ! బాబుని చూసిన వెంటనే "వీడు మా బిడ్డయితే బావుండు" అనుకున్నాం. వీణ్ణి దత్తత చేసుకోవాలని ఎంతో ముచ్చటపడ్డాం. కానీ నిన్నడగడానికి జంకాం. చాలా రోజులు తర్జన భర్జనపడి చివరికి అడిగేశారాయన. అప్పుడు నువ్వు ఇష్టపడలేదు. ఇంక ఆ విషయం ఎత్తకూడ దనుకున్నాం. బాబుని మాకు దత్తత ఇవ్వక పోయినా వాడి మంచి చెడ్డలు చూడాలనే నిర్ణయించుకున్నాం. కానీ ఆ దేవుడు నీ మనసు మార్చాడు. ఇంక నువ్వు కూడా నా బిడ్డవే!" మురిపెంగా బాబుకేసి చూస్తూ అంది.

రేవతి కళ్ళు సిగ్గుతో వాలిపోయాయి.

"ఛ! ఛ! నేనెంత దారుణంగా వూహించాను? తల్లిదండ్రుల్లాంటి వాళ్ళ మాటల్లోని అర్థాల్ని గ్రహించలేక పాపపుటాలోచన చేశాను. నా పాపానికి నిష్కృతి లేదు.... నా కన్నీటితో ఈ దంపతుల కాళ్ళు కడిగినా నా పాపపు వూహకి పరిష్కారం కాదు" అనుకుని అమాంతం గోపాలరావు కాళ్ళ మీద పడి బావురుమంది.

"రేవతీ" కంగారుగా ఆమెని లేవదీశాడు గోపాలరావు.

"రేవతీ! నీకిష్టం లేకపోతే...." తన ఆనందానికి ఆనకట్ట వేస్తూ అంది పార్వతి.

ఇష్టం లేక కాదమ్మా! తల్లిదండ్రుల ప్రేమ ఎలా వుంటుందో ఎరగని నాకు తల్లిదండ్రుల్లాంటి మీరు దొరికి అనునయంగా మాట్లాడుతుంటే ఆనందం ఆపుకోలేకపోయాను. ఇంక నించి బాబు నా బిడ్డ గాడు. మీ బిడ్డ" మనస్ఫూర్తిగా అంది రేవతి.

లోకంలో వున్న ఆనందమంతా గోపాలరావు దంపతుల మొహాల్లో చోటు చేసుకుంది.

"ఆది దంపతుల వంటి ఈ దంపతులకి సేవలు చేసి నా ఋణం రవంతైనా తీర్చుకుంటాను" అనుకుంది రేవతి.

వాళ్ళ మాటలకి పూర్తి అర్థం తెలియని బాబు కిలకిల నవ్వుతూ గోపాలరావు కాళ్ళని చుట్టేశాడు.

"ఎవరు కన్నారెవరు పెంచారూ నవనీత చోరుని ఎవరు కన్నారెవరు పెంచారూ" అన్న పాట రేడియోలోంచి మృదు మధురంగా వినిపిస్తోంది. ●



## మేల్కొల్పు వాళ్ళు

నటీ నటులకు మేకప్ మెన్‌లు వుండటం సహజమే. కాని రాజ్‌బబ్బర్‌కు మేకప్ మెన్‌లతో పాటు వేకప్ మెన్‌లు కూడా వున్నారట. వాళ్ళిద్దరి పనేమిటంటే బబ్బర్‌ను నిద్ర లేపటమే! అంటే అంత మొద్దు నిద్ర పోతాడేమో! అందుకే యిద్దరు వేకప్ మెన్‌లను పెట్టుకున్నాడు.